RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 12 పేజీలు: 04 గురువారం 26 జూన్ 2025

## రూ.100 కోట్ల క్లబ్‌లో 'కుబేర'..




మన సాక్షి గొంతుక డెస్క్ సినిమా వసూళ్లపై తాజాగా టీమ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటివరకూ ఇది ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు అంచనా అని తెలిపింది. తమ చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పింది. దీనిపై సినీ ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంత్ కిషోర్‌కు ఎన్నికల గుర్తు




మన సాక్షి గొంతుక డెస్క్ బిహార్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్' పార్టీకి ఎన్నికల గుర్తును ఎలక్షన్ కమిషన్ కేటాయించిందిఎన్నికల గుర్తుగా 'స్కూల్ బ్యాగ్' ను కేటాయించింది. ఈ గుర్తుపైనే రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జన్ సురాజ్ పార్టీ పోటీ చేయనుంది. ఎన్నికల కమిషన్ నిర్ణయంపై పార్టీ నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. సంస్కరణలు, సమ్మిళిత అభివృద్ధి ద్వారా సామాజిక ఉద్ధరణ సాధించాలనే పార్టీ లక్ష్యానికి అనుగుణంగా పార్టీ గుర్తు ఉందని తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు గుడ్ న్యూస్



మన సాక్షి గొంతుక డెస్క్ రోడ్డు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలియ జేసింది. ప్రమాదం జరిగిన వారంలోపు రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తామని ప్రకటించింది.రోడ్డు ప్రమాదం జరిగిన బాధితులకు వారంలోపు వారికి అయ్యే చికిత్సా ఖర్చు రూ. 1.5 లక్షల వరకు ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించారు.ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్పందించాలని, ప్రమాద వివరాలు, క్షతగాత్రుల వివరాలు ఈ-దార్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ వివరాల ఆధారంగా వారి చికిత్స ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అయితే ఆయుష్మాన్ భారత్ కింద నమోదైన ఆసుపత్రుల్లో మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపిన పొన్నం.. రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్సపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## పవన్ కల్యాణ్ కు సత్యరాజ్ వార్నింగ్.!



మన సాక్షి గొంతుక డెస్క్ దేవుడి పేరుతో తమిళనాడులో రాజకీయాలు చేస్తే ఊరుకోం అంటూ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి గట్టి వార్నింగ్ ఇచ్చాడు తమిళ నటుడు సత్యరాజ్. పెరియార్ సిద్ధాంతాలను నమ్మిన తమిళ ప్రజలను మీరు మోసం చేయలేరు. మురుగన్ సభతో మమ్మల్ని మోసం చేశారు అనుకుంటే అది మీ తెలివి తక్కువ తనమే అవుతుందని.. తమిళ ప్రజలు తెలివైనవారని తమిళనాట మీ ఆటలు సాగవని సత్యరాజ్ విమర్శించారు.

## సినీతారల సంసారాల్లో చిచ్చు



మన సాక్షి గొంతుక డెస్క్ టీపీసీసీ చీఫ్‌మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి, వ్యక్తిగత గోప్యతను భంగపరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీతారల వ్యక్తిగత జీవితాల్లో చిచ్చు పెట్టడం, జడ్జీలు, అధికారులతోపాటు బీఆర్‌ఎస్ నాయకుల ఫోన్లను కూడా ట్యాప్ చేయడం ద్వారా అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు బీఆర్‌ఎస్‌పై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చాయి, అదే సమయంలో రాజకీయ వర్గాల్లో ఈ ఆరోపణల నిజానిజాలపై చర్చ రేగింది.




## ఆధునిక సాంకేతికతకు మోడల్‌గా అమరావతి




మన సాక్షి గొంతుక డెస్క్ నూతన రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.ఫిక్కీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన జాతీయ కార్యనిర్వాహక మండలి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతి నగరాన్ని శతాబ్దాల తర్వాత కూడా టెక్నాలజీలో అధిష్టానంగా నిలిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలి



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి ఇవాళ తీర్పు వెలువరించారు.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి ఇవాళ తీర్పు ఇచ్చారు.

## చర్చకు సిద్ధం..

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటావో చెప్పు తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను సిద్ధం... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దేశానికి వెన్నెముకైనా రైతును గుండెల్లో పెట్టుకోని చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని మద్దికుంట మరియు మోహినికుంట గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూబి కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారుబి కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుబిఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారుబి సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబికాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారుబిఈ కార్యక్రమంలో మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య మోహినికుంట గ్రామ శాఖ అధ్యక్షులు బండి లక్ష్మీపతి జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు మద్దికుంట మరియు మోహినికుంట గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు ప్రెస్ మీట్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిబీఆర్ఎస్ పార్టీ అంటే గిట్టని వాళ్ళు ప్రతిపక్ష పార్టీలు కొన్ని పనిగట్టుకోని కేటీఆర్ కి ఈ రాష్ట్రంలో వస్తున్న పేరు ప్రతిష్టల పైన ఎలాగైనా బురద చల్లాలి అనే ఒక కుయుక్తితో,ఒక రాక్షస ఆనందం అనుభవించాలి అనుకూనే పార్టీలకు హచ్చరిక.ఈదేశంలో రైతులను దేవుళ్ళుగా, రైతును రాజుగా చేసిన పార్టీ ఈ దేశంలో ఏదైనా ఉంది అంటే అది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే, బీడు పారిన నేలలకు నీళ్లను మళ్లించి రైతు పాదాలు కడిగిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ, అలాంటి పార్టీ నీ పట్టుకొని ఏదో అంటే మాకు లాభం జరుగుతుంది. అని అనుకునే కుహనా పార్టీలకు హెచ్చరిక, ప్రజలు విజ్ఞానవంతులు 75 సంవత్సరాల భరతా వని చరిత్రలో ఎవరు రైతు కోసం పని చేశారు, ఎవరు రైతుకు సహాయం గా పెట్టుబడి సహాయం చేశారు, రైతుబంధు రూపమంలో చేశారు, రైతు కుటుంబం భవిష్యత్తు కోసం రైతు బీమాను ఎవరు కల్పించారు.ఒక పేదవానికి రెండు వందల రూపాయల.నుండి రెండు వేల పెన్షన్ తో ఆదుకున్న పార్టీ, ఏది అని ఆలోచన చేయనంత వాళ్లు ప్రజలు కాదు.అని తెలియజేస్తూ ఎవరైతే ఈ స్టేట్మెంట్ ఇచ్చారు వారికి తగిన గుణపాఠాన్ని చెప్తామని ముస్తాబాద్ మండల పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,మాజీ %గ్రా% కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దబ్బేడ రాజు హెచ్చరించడం జరిగింది.

# షైన్ హై స్కూల్ లో అవగాహనా సదస్సు

## నిర్వహించిన పోలీస్ సిబ్బంది.




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి ( మంద అశోక్ )అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని బోనకల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక షైన్ హై స్కూల్లో మంగళవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలని, ఇందులో విద్యార్థుల పాత్ర ఎంతయినా ఉందని బోనకల్ ఎస్సై పి.వెంకన్న పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం దేశం కూడా చాలా నష్టాన్ని పొందుతుందని చెప్పారు.కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ పిల్లలు అందరు నైతిక విలువలు కలిగి ఉండాలని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకూడదు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటీషన్ లో పోస్టర్లను తయారు చేసి అందరిని ఆశ్చర్య పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడమే ప్రథమ ప్రాధాన్యం



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూన్ 25, (మన సాక్షి గొంతుక) : చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యమని దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. బుదవారం హైదరాబాద్ వాస్తవ్యులు అంచూరు హన్మంతరావు గీత దంపతులు స్వామివారి అన్నదాన ప్రసాద వితరణకై రూ. 1,00,116/- లు విరాళంగా దేవస్థాన కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ కొలిచిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఈవో లక్ష్మి ప్రసన్న, ధర్మకర్త మండలి సభ్యులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొనిజేటి సుహాసిని మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి దయతో అందరూ బాగుండాలని ఆమె కోరుకున్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు, సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, దర్శన్ గౌడ్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ల ఎన్నిక లసన్నాహక సదస్సు

## లో పాల్గొన్న...మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ఖిల్లా ఘనపూర్ మండల్. జూన్ 25(మన సాక్షి గొంతు క ):మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పరిపల్లి గ్రామం లో స్థానిక సంస్థ ల ఎన్నికల సన్నాహ క సమావేశం నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో ఘనపూర్ మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది మండల్ నాయకులు మాట్లాడు తు స్థానిక సంస్థ ల ఎన్ని కల్లో సత్తా చాటా లని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి, 20 నెలలు ఔతున్న ఇచ్చిన 6గ్యారంటీ లు 420హామీలు నెరవేర్చలేదని ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది వచ్చే సర్వత్రక ఎన్ని కల్లో బి ఆర్ ఎస్ కి బ్రహ్మ రథం పట్టడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని పార్టీ నాయకులు సమన్వయం తొ పని చేసి పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు అదేవిదంగా పార్టీ నాయకుల సమన్వయం తొ గెలుపు గుర్రాల ను ఎంచుకోవాలని చెప్పారు కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మా రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాలిశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ళ కృష్ణయ్య మాజీ జడ్పీటీసీ సామ్య నాయక్ నాయకులు మన్యం గౌడ్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి ఎస్ బాలరాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు మండ్ల సుధాకర్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసిన నీలం రాజు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీలం రాజు మాట్లాడుతూ కూలీనాలి చేసుకొని జీవితాలు వెల్లదీస్తున్న పేద కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రభుత్వ పాఠశాలకు కావలసిన సదుపాయాలు కల్పిస్తుందని చక్కగా చదివి రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. దాదాపుగా 40 మంది పిల్లలకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పెన్నులు వగైరా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ నిర్మల ఉపాధ్యాయులు దహగం రమేష్ మరియు తోటి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నీలం రాజును శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలకు చేయూతనందించి విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న నీలం రాజు సేవలు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నిర్మల ఉపాధ్యాయులు దహగం రమేష్ కోటి సంజీవ్ దమయంతి పుష్ప సుకన్య లక్ష్మి సురేష్ సిద్ధార్థ రాములు భాగ్యలక్ష్మి సుజాత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొనుగోటి సత్యనారాయణ గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్ చంద్ ఉడుత సురేష్ ఆర్షం కుమార్ మానగాణి గోపాల్ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి (మంద అశోక్ )మధిర వాస్తవ్యులు నవయుగ లాడ్జ్, కొండా హెూటల్ అధినేత రాయల కొండలరావు హైమావతిల వివాహ వార్షికోత్సవం సందర్భంగాలిఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు కుమారులు రాయల పుల్లారావు రాజేశ్వరి, రాయల తరుణ్ ఉమా భార్గవి,రాయల వెంకట్ స్రవంతి ,మనవడు జస్విత్ రాజ్ ఈసందర్భంగా పెళ్లిరోజు జరుపుకుంటున్న రాయల కొండలరావు హైమావతిలకు అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులకు మరియు వారి స్నేహితులు ఖమ్మం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు, కె.వి.ఆర్ చికెన్ సెంటర్ అధినేత చిమటా వాసుదేవరావు, ఉమ్మడి జిల్లా ఆయుష్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కందుల రాంబాబు,ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ వార్డు కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మి రమేష్లకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

# తెలంగాణలో బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు





స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 25, (మన సాక్షి గొంతుక) : తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుదవారం మున్సిపాలిటీ జంట పట్టణం శివునిపల్లి లోని వ్యవసాయ మార్కెట్ నందు 2కోట్ల 12లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా పథకం ద్వారా 13మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 87మంది సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 24లక్షల 78వేల 500రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నం చేయాలని అప్పుడే రైతులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు వ్యవసాయ సంబంధిత సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు మార్కెట్ ఆవరణలో అందుబాటులో పెడుతూ రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 1లక్షా 4వేల కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. గడిచిన 9రోజులలో సుమారు 60లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయన్ని అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సాహించడని క్వింటాకు 500బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. వీటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలోని పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. అధికారంలోకి రావాలని ఒకరు, అధికారం కోల్పోయమని ఇంకొకరు సహనంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన 11ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ 10ఏళ్ళు అధికారాన్ని అడ్డు పెట్టుకొని అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేద ప్రజల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు, రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని, అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నేతలు దూదిపాల నరేందర్ రెడ్డి, నూకల ఐలయ్య, ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నేతలు సింగపురం వెంకటయ్య, ఆరేల్లి అశోక్, తోట సత్యం, నీల ధనలక్ష్మి రాములు, బూర్ల రాజు, అంజద్ పాషా, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం 2025లోనే బీసీ కుల జన గణన చేపట్టాలి...

## రాష్ట్ర బీసీ బిల్లు వెంటనే ఆమోదించాలి..నెల్లికంటి సత్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ బీసీ ఉద్యమాలకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా 2025 లోనే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిసి చట్టాన్ని కేంద్రం వెంటనే ఆమోదించాలనీ నెల్లికంటి సత్యం అన్నారు.రాజ్ బహాదూర్ గౌర్ హాలులో బీసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్సీ సత్యం మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు ఈ దేశాన్ని అన్ని రంగాలలో తమ భుజస్కందాలపై మోస్తున్నారన్నారు .ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలు నాలుగవ శ్రేణి ప్రజలుగా అగ్రవర్ణపు ఆధిపత్యపార్టీలు గుర్తిస్తున్నాయన్నారు. దేశంలోని పశువులు పక్షులు, జంతువులను లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు బీసీలకు జనగణన ఎందుకు చేపట్టడం లేదన్నారు. నూటికి 60 శాతం గా ఉన్న బీసీలు కడుతున్న పన్నుల మీద ఈ దేశం నడుస్తున్నదన్నారు కానీ విద్యలో ఉద్యోగ అవకాశాలు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడం దారుణమన్నారు.సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి 2025 లోనే బీసీ కుల జనగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు బిల్లు తేవాలన్నారు.అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి వారికి 10శాతం రిజర్వేషన్ ఇవ్వడం తో మోడీ ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాల పక్షపాతి అని తేలిపోయింది అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్నారు కానీ ఎవరు ఎంత శాతం ఉన్నారో లెక్కలు తీసి ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా ఇవ్వాలన్నారు. బీసీల ఓట్లతో అధికారంరావడానికి, నేను కూడా బీసీనే అంటూ మోడీ బీసీలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం,బీసీల కులగనన చేయడానికి మొదట నిరాకరించినా తర్వాత దిగిరాక తప్పలేదు అన్నారు. బీసీ కుల జన గణను 2028 దాకా సాగదీసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పొందడానికి మోడీ ప్రభుత్వం ,బిజెపి పార్టీ కుట్ర చేస్తుందన్నారు. బీసీలకు మంత్రిత్వ శాఖను కూడా మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం అగ్రవర్ణపు ఆధిపత్య ధోరణి తెలియచేస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు చేసిన బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలన్నారు, గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన పెండింగ్ నిధులను, వెంటనే మంజూరు చేయాలన్నారు.కామరెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలన్నారు.. రాష్ట్ర శాసనమండలిలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలని బీసీల తరఫున మాట్లాడుతానన్నారు.రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీ హక్కుల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి కావలసిన సహాయసహకారాలు అందిస్తామన్నారు.ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ జులై 14న అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రధాన మంత్రికి కులజనగణన మీదా దరఖాస్తులు ఇవ్వాలనీ ,సంఘం విస్తరణ,లక్ష సభ్యత్వం చేర్పించడం, జిల్లా మహాసభలు జులై చివరి వరకు,రాష్ట్ర మహాసభలు ఆగస్టు మొదటి వారంలో నిర్వహించనున్నట్టు చెప్పారు.ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ నేదునూరి రాజమోళి, ఆఫీసు బేరర్లు బొడ్డు పెల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామి,బి బాలయ్య,బత్తిని సదానందం,ప్రమీల, పల్నాటి యాదయ్య,రమేష్ ,బాపు రాజు, తదితరులు పాల్గొన్నారు



# నివాసాల మీదగా 11 కెవి విద్యుత్ లైన్ వద్దు

## సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మంద సైదులు . ఖమ్మంపాడు గ్రామస్తులు ఆందోళన.

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి (మంద అశోక్ )మధిర మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ప్రజలు జనావాసాల మీదగా విద్యుత్ 11 కెవి లయన్ ఏర్పాటు చేయడానికి వ్యతిరేకిస్తూ దానిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విద్యుత్ లైను గ్రామం బయట నుండి ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడి కార్యాలయ సిబ్బందికి అందజేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు బాజినేని వెంకటనరసయ్య బడిత్య లాలు అంగడాల అమరయ్య షేక్ లాల్ సాహెబ్ నాగులు మీరా రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన వారికి

# ఉద్యోగ అవకాశం కల్పించాలి



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండలం, బేగరి కంచ గ్రామంలో అమెజాన్ కంపనీలో భూములు కోల్పోయిన కుటుంబాల నిరుద్యోగ, యువతీ, యువకులకు, అమెజాన్ కంపనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అమెజాన్ కంపనీ యాజమాన్యానికి మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టీ యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడ శివ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కంపెనీ ఎచ్ ఆర్ స్పందించి రెండు రోజుల్లో ఉద్యోగ నియామకాలు చెపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్‌పాఠశాలకు ధీటుగాఫలితాలుసాధించాలి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 25, (మనసాక్షి గొంతుక) :



కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుదవారం మున్సిపాలిటీ జంట పట్టం శివునిపల్లిలోని గిరిజన హాస్టల్ డార్మీటరీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన హాస్టల్ భవనానికి 63లక్షల 50వేలతో మరమ్మత్తులు చేపట్టి ప్రారంభించుకున్నామని తెలిపారు. అతి త్వరలోనే గిరిజన వసతి గృహాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రహరీ గోడ, ల్యాండ్ లేవలింగ్ చేసి పూలమొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో అత్యధికంగా గురుకుల పాఠశాలలు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గురుకుల, కస్తూరిభా, మోడల్, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జిలను, కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో డిఎస్ వెంకన్న, డిటిడివో ప్రేమకళ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంఈవో, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలను తొలగించిన ఏసిపి శంకర్ రాజ్...


మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ బోయిన్ పల్లి సెవెన్ టెంపుల్ వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డును ఆక్రమించి పలు ఆక్రమణలు గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ఇది ప్రధాన రహదారి కావడంతో చాలా భారీ ఎత్తున ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది. ఇది గమనించిన ఎసిపి శంకర్ రాజ్ ఉన్నత ఆధికారులైన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని అధికారులు సూచించడంతో ఎసిపి శంకర్ రాజ్ ఆధ్వర్యంలో పలు ఆక్రమణలను వెంటనే తొలగించారు. తొలగిస్తున్న సమయంలో ఎటువంటి శాంతి భద్రతలకు విగాథం కలగకుండా డీసీపీ రాహుల్ హెగ్డే అదనపు డీసీపీ వేణుగోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐలు మధుబాబు జానకిరామ్ ఎస్సై లు అశోక్ రెడ్డి దేవదాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ ఆక్రమణలు కూల్చివేశారు. ఈ కూల్చివేతలతో ప్రధాన రహదారి కాస్త ప్రయాణానికి అనుకూలంగా మారిందని స్థానికులు మీడియాకు వివరించారు.

### వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా లక్కీ డిప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్

ఖిల్లా మన సాక్షి గొంతుకఘనపూర్ మండల్. జూన్ 25 వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం 1 వ మరియు 5 వ తరగతులకు లక్కీ డిప్ ద్వారా ప్రవేశం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ చింతకుంట విశ్వం బాబు, వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ధ్యారపోగు వెంకటేష్, భోజ రాజు, ఎడవల్లి వీరప్ప, జి వెంకటేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఈడి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్ గారు ఎస్సీ వెల్ఫేర్ రాజేంద్రప్రసాద్ గారు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఓయో రూములో బ్యూటీషియన్ అనుష ఆత్మహత్య...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ ఓయో రూములో బ్యూటీషియన్ గా పనిచేస్తున్న అనుష 26 అనుమానాస్పదంగా మృతి చెందింది. స్థానికులు ఓయో సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. భర్తతో విభేదాల కారణంగా భర్త నుండి విడిపోయి నల్లగండ్లలో ఒంటరిగా తల్లిదండ్రుల వద్ద ఉంటున్న బ్యూటీషియన్ అనుష 26 ఈనెల 23 సాయంత్రం 6 గంటలకు స్నేహితుల వద్దకు వెళుతున్నానని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఫోన్ చేసినా స్పందన లేదని తల్లిదండ్రులు తెలియజేశారు. పోలీస్ కంప్లైంట్ ఇద్దామనుకున్న తరుణంలో ఈ తతంగం జరిగిందని తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాయదుర్గంలోని క్యాబిన్ ఓయో లో అనుష ఆత్మహత్య పాల్పడింది. ఆత్మహత్య గల కారణాలు ఆమెతో ఎవరు వచ్చారు. తేల్చుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఓయో మేనేజర్ మరియు ఇతర అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు రాయదుర్గం పోలీసులు తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి.. తలసాని శ్రీనివాస్ యాదవ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ మొండా మార్కెట్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీని ఆయన డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని రిజర్వేషన్ గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు. బీసీ వర్గాలు రిజర్వేషన్ పెంపు కోసం ఎంతో కాలం నుంచి బిసి ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదించడం చేతులు దులుపుకోవడం కాదని దానికి చట్టబద్ధత కల్పించే విధంగా ముందుకు రావలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మంత్రి గడ్డం వివేక్ కి ఘన స్వాగతం పలికిన కొమ్ము అశోక్ యాదవ్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ భీమారం మండల కేంద్రంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన కార్మిక శాఖ మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల పనులకు శంకుస్థాపన చేశారు,అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. మండల కేంద్రానికి మొదటిసారి రావడంతో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలేటి రవి,తాజా మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మన్ తాజా మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ గద్దె రామిరెడ్డి,వనపర్తి రమేష్ యూత్ అధ్యక్షులు భూక్య రాజ్ కుమార్ అన్నమల్ల అశోక్,జాడి రాజు పవన్ కళ్యాణ్,పాకురుద్దీన్, అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండగ కాదు.. పండుగ వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ గణపురం రాజు మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి మహేశ్వరం మండల కేంద్రంలో పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, మరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## కాంగ్రెస్ విస్తృత సమావేశానికి విచ్చేసిన అతిధులకు స్వాగతం పలికిన.జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయ్ భాస్కర్ జూన్ 25

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు హరిత హెూటల్ నందు ఏర్పాటు చేసిన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎంపి విశ్వనాథ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మరియు వెంకటేష్ లకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్. కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ అధ్యక్షుడు నల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు.



## వంద రోజులప్రణాళిక ఏమైంది? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ వద్ద ఎస్ఎన్డిపి ( ఎస్ ఎన్ డి పి%ా%) నాలా పనులను పర్యవేక్షించిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మొదటి దశ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని,రెండో దశకు సంబంధించిన నిధులు కూడా మంజూరు అయ్యాయని గుర్తు చేశారు.అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుతం తిరిగి ప్రారంభించిన ఈ పనులు వచ్చే ఆరు నెలల్లో పూర్తవుతాయని అంచనా వేశారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముంపుకు గురి కాకుండా తాత్కాలికంగా కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ నగర్ నాలాకు కలిపే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు సంబంధిత అసోసియేషన్లతో చర్చించి సమ్మతించుకున్నట్లు తెలిపారు.కానీ ప్రధానంగా నాలాలోని చెత్త,మట్టిని తొలగించకుండా వదిలేయడం వల్ల ముంపు పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసారు.100 రోజుల ప్రణాళిక అంటూ ప్రజలను మభ్యపెట్టే బదులు,ప్రజా సమస్యలపై గైడెన్స్ ఏమి ఉన్నాయి? అమలు దిశగా మీరు ఏ విధివిధానాలను చేపడుతున్నారు?"అంటూ తీవ్రంగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో లోకసాని కొండల్ రెడ్డి,ధర్పల్లి అశోక్,ఇంటూరి అంకిరెడ్డి,సుశీల రెడ్డి,గౌని శ్రీనివాస్ గౌడ్,రాజేష్, మహేందర్,రాజు యాదవ్,సునీల్ యాదవ్,అరుణ్ కుమార్,ఉత్తిపల్లి శ్రీనివాస్,హుడా కాంప్లెక్స్ సభ్యులు మల్లారెడ్డి,అనూప్ రాజా,సుధామా,సలీం, కిరణ్ కుమార్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్. మొక్కలు నాటే కార్యక్రమం

ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి
మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బూతు అధ్యక్షులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది 156 157 బూతులఅధ్యక్షులు సత్యనారాయణ రావు సునంద శక్తి కేంద్ర ఇన్చార్జ్ స్థానిక మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము న్యూ గాయత్రి నగర్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి,స్థానిక మీర్పేట 2 మున్సిపల్ అధ్యక్షులు తులసి ముఖేష్ సుల ప్రభాకర్ సోమేశ్వర్ గాజుల మధు సత్తయ్య సుధాకర్ కాశీరాం శ్రీనివాస్ మహాజన్ వేణుగోపాల్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి హైందవి అనిల్ ఈ కార్యక్రమం ఎమినేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ప్రొబేషనరీ ఎస్సైలు మంజుల, శ్రీశైలం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రొబెషనరీ ఎస్సైలు శ్రీశైలం, మంజుల అన్నారు. యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ - 2025 కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్, తెలంగాణ ఆదర్శ పాఠశాలలలో మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పాఠశాలల యాజమాన్యం సహకారంతో విద్యార్థులకు పోస్టర్ ఆర్ట్ డ్రాయింగ్, స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్సైలు బహుమతులను ప్రధానం చేశారు. ఎస్సైలు మాట్లాడుతూ యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుంటున్నారన్నారు. యువత మత్తు ముసుగులో పోకుండా విద్యను క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరి తల్లిదండ్రుల పేరుతో పాటు కళాశాలలో పేరును తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల రేవంత్ రెడ్డి?

మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది ......

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం. రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎం సాధించారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టు బడి సాయంగా కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు. కేసీఆర్ గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు.. కానీ ఏనాడు మీలాగ ఇంత హంగామా చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడత పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ఆటకెక్కించినందుకా ? రైతు భీమా ప్రీమియం కట్టనందుకా ? కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇంకా అమలు చేయనందుకా ? రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరుస్తున్నందుకా ? నాడు కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయం పండగ అయితే... రేవంత్ రెడ్డి పరిపాలనలో వ్యవసాయం దండగ అయినందుకా ? నీ సంవత్సరన్నర పరిపాలనలో 500 పైన రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా ? నీ పరిపాలనలో పండించిన ధాన్యం సకాలంలో అమ్ముకోలేక కల్లాల పై పిట్టల్లాగా రైతులు రాలిపోయినందుకా ? ఎందుకు చేసుకోవాలి సంబరాలు రేవంత్ రెడ్డి ? కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నావు. రైతు సంబరాల్లో పాల్గొనాలని పిలిచిన రైతులెవ్వరు పాల్గొనటం లేదు ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారు ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతుల కిచ్చిన హామీలు నెరవేర్చు ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలి. అందరూ రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేయాలి.అన్ని రకాల వడ్లకు పాత సీజన్ లతో సహా రూ. 500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి అని రైతుల పక్షాన %దీ=ూ% పార్టీ డిమాండ్ చేస్తోంది.

## పార్టీ బలోపేతానికి క్లస్టర్ కమిటీలు

# దుబ్బచెర్లలో ప్రచారంకార్యక్రమం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



ప్రియతమ నేత,మాజీ శాసనసభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాలను క్లస్టర్లుగా విభజించారు.ఈ నేపథ్యంలో, సుభానపూర్,దుబ్బచెర్ల, దిల్వార్ గూడ,అయ్యారావు పెల్లి గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటుచేసి,క్లస్టర్ కన్వీనర్‌గా రామచంద్ర రెడ్డి, కోఆర్డినేటర్‌గా పాండురంగారెడ్డి,మరియు 10 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమించారు.ఈ కమిటీ భాగంగా ఈరోజు దుబ్బచెర్ల గ్రామాన్ని సందర్శించి,అక్కడి సీనియర్ నాయకులు,గ్రామస్తుల సలహాలు,సూచనలు స్వీకరించారు గ్రామ ప్రజల అభిప్రాయాలు,స్థానిక సమస్యలు,పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కందుకూరు మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ ఎగ్గిడి జగదీశ్వర్ కురుమ,పలాస శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీని గ్రామీణ స్థాయిలో మరింతగా మద్దతు పొందేందుకు,ఈ తరహా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగనున్నాయని క్లస్టర్ కమిటీ సభ్యులు తెలిపారు.

# స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులుగా సోమపొంగుశ్యాం సుందర్

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి (మంద అశోక్ )





స్వేరో సంస్థ వ్యవస్థాపకులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు ఎమ్.ఇదయ్య ఆధ్వర్యంలో మధిర లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నాగులవంచ రైల్వే కాలనీకీ చెందిన సోమపొంగు శ్యాంసుందర్ నీ మధిర నియోజకవర్గం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జ్ఞాన యోధులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ స్వేరో సంఘాన్ని బలోపేతం చేస్తూ స్వేరో సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలలో గ్రామాలలో మరింత ముందుకు స్వెరో సంఘాన్ని తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కష్టపడుతూ మరింత ముందుకు తీసుకెళ్తానని అనడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎం శివాజీ, జనరల్ సెక్రెటరీ ఉపేందర్, స్వేరో నాయకులు ఎం.హరీష్,డి. సందీప్,జి.సాకేత్, రోశయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లో జయప్రదంగా

మనసాక్షిగొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




హైదరాబాదులోని హిమాయత్ నగర్‌లో గల రాజబహదూర్ గౌర్ హాల్లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది.ఈ సమావేశంలో బీసీ వర్గాల హక్కుల సాధన,రాజకీయ ప్రాతినిధ్యం, విద్య,ఉద్యోగాల్లో న్యాయమైన వాటా అంశాలపై విస్తృతంగా చర్చించారు.సభకు శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ధూళిపాళ ధనుంజయ నాయుడు,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నేదునూరి రాజమౌళి సమావేశానికి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్స్ అయిన కామ్రేడ్ పల్నాటి యాదయ్య,కామ్రేడ్ బొడ్డుపల్లి కృష్ణ,కామ్రేడ్ చింతకింది కుమారస్వామి,కామ్రేడ్ ప్రమీల,కామ్రేడ్ పి. బాలయ్య,కామ్రేడ్ బత్తిని సదానందం,కామ్రేడ్ రమేష్ తదితరులు పాల్గొని బీసీల హక్కుల కోసం నడుస్తున్న ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు.సమావేశం అనంతరం భావి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుని,బీసీ వర్గాల ప్రయోజనాలను సాధించేందుకు సమితి ముమ్మరంగా కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# గిరిజననాయకుల ఆధ్వర్యంలో.. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో.. రైతులకు న్యాయం జరుగుతుంది గిరిజన నాయకులు

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా పథకం లో భాగంగా రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం సందర్భంగా మహేశ్వరం మండల గిరిజన నాయకుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండు నాయక్ ఝాన్సీరామ్ నాయక్ దసరు నాయక్ హర్యానాయక్ సురేష్ నాయక్ శ్రీను నాయక్ నాగేందర్ సురేష్ రవి నాయక్ లాలూ నాయక్ మున్యా నాయక్ శశికాంత్ పలువురు గిరిజ నాయకులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.





# ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝ గారు బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వారిని సన్మానించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ తో సమావేశమై గత సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి పనులపై మరియు చేయాల్సిన పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు మిడిదొడ్డి భాను కుమార్ తదితరులు పాల్గొన్నారుబి

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా పబ్బతి జగదీష్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి(మంద అశోక్)





మధిర సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని రాయపట్నం సెంటర్లో ఉంటున్న మదిర సేవాసమితి కల్చరల్ యాక్టివిటీస్ చైర్మన్,ఆర్టిఏ ఏజెంట్, జర్నలిస్ట్ పబ్బతి జగదీష్ జన్మదిన వేడుకలను సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ముvvా రామకృష్ణ, లింగంపల్లి అప్పారావు, నకిరికంటి గోవిందు, వేముల నవీన్ కుమార్ తదితరులు శాలువాతో దంపతులను సత్కరించి జన్మదిన వేడుకలు జరిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సంస్థాగతంగా ఏబీవీపీని బలోపేతం చేస్తూ విద్యార్థి పరిషత్ ను ముందుకు తీసుకెళ్తా

ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ఆర్మూర్ లో జరిగిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత అభ్యాస వర్గ లో జనగామ జిల్లా నూతన కన్వీనర్ గా గుంటుపల్లి కార్తీక్ ను నియమిస్తూ ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డా జాన్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.గుంటుపల్లి కార్తీక్ క్రమశిక్షణ గల కార్యకర్త అని గతం లో అనేక సార్లు విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి కొన్ని వేల మంది విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు.గుంటుపల్లి కార్తీక్ ప్రస్తుతం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో యం.కాం చదువుతున్నారని అన్నారు. రాబోయే రోజులలో విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ని సంస్థగతంగా పటిష్టం చేస్తూ విద్యారంగ సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశిస్తూ ఈ యొక్క బాధ్యతను గుంటుపల్లి కార్తీక్ కు నమ్మకంతో అప్పజెప్పామని అన్నారు.ఈ సందర్భంగా గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ యొక్క బాధ్యతనిచ్చినందుకు రాబోయే రోజులలో అనేక ఉద్యమాలు నిర్వహించి సంస్థాగతంగా జిల్లాలో ఏబీవీపీని బలోపేతం చేస్తూ విద్యార్థి పరిషత్ ను ముందుకు తీసుకెళ్తానని అన్నారు.నాకు సహకరించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా జాన్ రెడ్డి కి మరియు రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు కు ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్తీక్ కు తోట హృతిక్ సాయి,నితిన్,సాయి,దుర్గాప్రసాద్, వంశీ,తదితరులు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లలిస్టుప్రకటించాలిసీపీఎం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం



నిడమనూరు మండలంలోని నిడమానూరు,సూరేపల్లి,వల్లభాపురం,ఎర్రబెల్లి, గ్రామాలలో మొదటి విడతలు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టును వెంటనే ప్రకటించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. ఆయా గ్రామాలలో అర్హులను గుర్తించి ఆ లిస్టును జిల్లా అధికారులకు సకాలంలో చేరవేయడంలో ఆలస్యం కారణంగా మొదటి విడతలో మండలంలోని పై నాలుగు గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక లిస్టు రాలేదని వారన్నారు. ఎన్నో ఆశలతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ఎదురుచూస్తున్నారని, అధికారుల, స్థానిక అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం సమన్వయ లోపం కారణంగా అర్హులైన నిరుపేదలు నష్టపోతున్నారని వారన్నారు. కోటి ఆశలతో ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులు ఎదురుచూస్తున్నారని, ఎంపిక చేసిన లబ్ధిదారుల లిస్టును వెంటనే విడుదల చేసి మిగిలిన గ్రామాల మాదిరిగానే మండలంలోని ఆ నాలుగు గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అర్హులైన పేదలను ఆదుకోవాలని కోరుతూ బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆగిపోయిన నాలుగు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తిరిగి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్ధిదారుల పేర్లను ప్రకటించాలని కోరారు, ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎంపిక చేయబడిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు బిల్లుల చెల్లింపులు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా చూడాలని, పైరవీలకు, అధికార పార్టీ నాయకులకు అవినీతి అక్రమాలకు చోటు లేకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొలని, ఉన్నతా అధికారుల పర్యవేక్షణలో కొనసాగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఒక ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు కొండేటి సైదులు, వింజమూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.కొండేటి శ్రీను 9866760032

# 14వ వార్డులో చిల్డ్రన్ పార్క్ సిసి రోడ్డుల ప్రారంభం

ఆర్ఓబి మెట్లను ప్రారంభించిన మంత్రిడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన దివ్యాంగులుమన సాక్షి గొంతుక ప్రతినిధి




రామకృష్ణాపూర్,జూన్ 25. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 14వ వార్డు పోచమ్మ బస్తి లోని ఓపెన్ జిమ్, సిసి రోడ్డు, డ్రైనేజీ, ఆర్ఓబి మెట్లను కార్మిక మైనింగ్ ఉపాధికల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని మంత్రికి దివ్యాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు మారేపల్లి నరేష్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అందులో భాగంగానే 14వ వార్డులో 28 లక్షల నిధులతో సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్, డ్రైనేజ్ పనులు చేపట్టిప్రారంభించడం జరిగిందన్నారు. క్యాతన్ పల్లి, కురుమ పల్లె ప్రజల సౌకర్యార్థం 15 లక్షల రూపాయలతో ఆర్ఓబి మెట్ల మార్గాన్ని నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గద్దె రాజు, అధికారులు ఏ ఈ, డి ఈ, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వడ్లాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, పొలం సత్యం, ఏల్పుల సత్యనారాయణ, సంఘ రవి, గండి కుమార్, మేకల రమేష్, మహిళలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ నాయకత్వంలో పేదలకు న్యాయం రైతు భరోసా పథకానికి

## రైతుల నుండి స్పందన: సిహెచ్ యాదయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య. యాదయ్య మాట్లాడుతూ:-రైతు భరోసా కార్యక్రమం ద్వారా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్నదాతలకు న్యాయం జరుగుతోంది.ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మరియు నియోజకవర్గ ఇంచార్జ్ కేఎల్ఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.కేఎల్ఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేయడంలో ముందుంది.వారి సేవా దృక్పథం ప్రతి పేదవాడికీ సహాయం అందేలా చేస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని నమ్మకం ఉంది.ఇందిరమ్మ ఇచ్చిన పార్టీ అయిన కాంగ్రెస్ ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంగా మారి రైతులకు గౌరవం కల్పిస్తోంది,అని అన్నారు సిహెచ్ యాదయ్య పేర్కొన్నారు.



# జనగాం ఎమ్మెల్యేను పరామర్శించిన పీర్జాదిగూడ మాజీ మేయర్ జెక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి/మన సాక్షి గొంతుక

జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం కాలుకు గాయమై హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటికి పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలసి ఆరోగ్య పరిస్థిని తెలుకొని పరామర్శించారు. ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఎలిమినేడ్ గ్రామంలో రైతు భరోసా రైతుబంధు సంబరాలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి
మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

రైతుబంధు రైతు భరోసా సంబరాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో వ్యవసాయ రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నంనియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి ఆదేశాల మేరకు ఎలిమినేడు గ్రామంలో సంబరాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, మంచిరెడ్డి వెంకట్ రెడ్డి, గట్టు జంగయ్య ,పొగాకు స్వామి, గట్టు భాష ,చంద్రశేఖర్ రెడ్డి ,గోపాల్ ,శ్రీశైలం ,గజ్జల శివశంకర్ ,ఆర్కసురేష్, గణేష్ ,జలంధర్ ,తిక్క ఈ మహేందర్ ,హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వాన్ని మరిచిన



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 25 హైదరాబాద్ కొనాపురం గ్రామానికి చెందిన వెల్దే లక్ష్మి భర్త వెల్దే సారయ్య గత 12 సంవత్సరాల క్రితం మరణించాడు.తల్లికి ఇద్దరు కుమారులు ఐదుగురు బిడ్డలు పెద్ద కుమారుడు వెల్దె సదానందం చిన్న కుమారుడు వెల్దే శ్రీనివాస్ ఇద్దరు కుమారులకు సమానంగా మూడు ఎకరాల భూమి ఎవరి భావి వారికి సొంతంగా తండ్రి పంచి ఇచ్చినాడు 2022న ఇద్దరు కుమారులు తన తండ్రి ఇచ్చిన ఇంటిదగ్గర జాగాలో ఇల్లు కట్టుకున్నారు. ఇద్దరు తల్లికి ఇల్లు కట్టి ఇవ్వమని అడిగితే మేము కట్టుకున్న తర్వాత కడతామని చెప్పారు. ఇప్పుడు కట్టమంటే గత నాలుగు సంవత్సరాల నుండి తల్లిని ఇబ్బంది పెట్టి నానా రకాలుగా వేధిస్తున్నారు. తల్లి గత నాలుగు సంవత్సరాల నుండి తెలిసిన వారి ఇంట్లో కిరాయికి ఉంటుంది. తల్లికి ఆశ్రయం కల్పించిన వారితో గొడవ పెట్టుకున్నారు పెట్టిన ఇబ్బందులతో ఆశ్రమం ఇచ్చిన వారు వెళ్లగొట్టారు గత ఎనిమిది రోజుల నుండి కోనాపురం గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్నది. గ్రామంలో చూసే ప్రజలు ఇద్దరు కుమారులకు జన్మనిచ్చి చదివించి పెళ్లిళ్లు చేసి ఇద్దరికీ ఇండ్లు కట్టించి మూడు ఎకరాల భూమి ఇచ్చిన తర్వాత కూడా తల్లిని పట్టించుకోని కొడుకులను ఈ సమాజంలో మేము ఎక్కడ చూడలేదని గ్రామంలో ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో ఇప్పటికీ ఒక పది సార్లు పంచాయితీ నిర్వహించిన వారిలో మార్పు లేక చెన్నారావు పేట పోలీస్ స్టేషన్ లో ఇద్దరు కుమారులను పిలిపించి మాట్లాడినారు. పోలీస్ స్టేషన్ లో మా తల్లికి మేము ఇల్లు కట్టిస్తామని చెప్పి వస్తున్నారు. మళ్లీ వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదు.అని తల్లి ఆవేదన వెల్దే లక్ష్మి యొక్కఇద్దరు కుమారుల మీద స్థానిక పోలీసులు చట్టరీత్యా చర్య తీసుకుని న్యాయం చేసేలా చొరవ చూపాలని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

## ఏబీవీపీ మంచిర్యాల జిల్లా నూతన కన్వీనర్

# గాలావుడియా అనిల్ కుమార్



మనసాక్షి గొంతుక : రామకృష్ణాపూర్
ఇంధూర్ విభాగ్ ఆర్మూర్ లో జరుగుతున్న ఎబివిపి ప్రాంత అభ్యాస వర్గంలో లో మంచిర్యాల జిల్లా నూతన కన్వీనర్ గా రామకృష్ణాపూర్ కి చెందిన లావుడ్యా అనిల్ కుమార్ ని %ూదీవూ% రాష్ట్ర అధ్యక్షుడు డా.జానా రెడ్డి నియమించాడ%శీ% జరిగింధీ. ఇ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తిసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా ప్రభుత్వం పై ఒత్తిడ్డి తెస్తాం అని అన్నారు. అలగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విదుదల చేయాలన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ఎద్దు హరీష్



మన సాక్షి గొంతుక
బచ్చన్నపేట మండలం
జనగామ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ వారిని శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.



